

# పిలుపు

వి. రాజారామమోహనరావు

ఆనందరావుకి ఆతృతగా వుంది. అప్పటికే అయిదారుసార్లు చదువుతున్న పుస్తకాన్ని తెరవటం మూయటం చేశాడు.

"మంచి పుస్తకం నీకు బాగా నచ్చుతుంది నీ ఆలోచనా ధోరణి నాకు తెలుసు కాబట్టి చెపుతున్నాను." అన్నాడు స్నేహితుడు ఆ పుస్తకం యిస్తూ.

గన్నేరుచెట్టు మొదట్లో పెట్టిన పుస్తకం వేపు చూశాడు ఆనందరావు గాలికి కొద్దిగా కదులుతున్నాయి కాయితాలు అందులోని అనాధల జీవితాలు గుర్తుకు రాగానే మనసులో బాధ కదలటం మొదలైంది ఇంక లాభం లేదని నెమ్మదిగా లేచాడు

రూముకి తాళంవేసి వీధి గుమ్మం దాటబోతుంటే పచ్చటి గన్నేరు పువ్వొకటి రాలి చేతిమీద పడింది

జ్ఞానం తెలిసిన దగ్గరనుంచీ పూవులంటే యిష్టంగా వుండేది ఆనందరావుకి. ఆ యిష్టం సుశీల పరిచయంతో మరింత పెరిగింది ఎడారిలాంటి తన బతుకులో ఒయాసిస్ చల్లదనాన్ని అనుభవానికి తెస్తోంది సుశీల ఆ సుశీలతో తన బతుకు స్థిరపడేదీ లేనిదీ తెలుస్తుంది త్వరలో మళ్ళీ ఆత్రుత కమ్ముకోబోయింది ఆనందరావుని

ఆ విషయంమీంచి మనసు మళ్ళించాలని ప్రయత్నిస్తూనే బజారువేపు నడిచాడు కొంచం మబ్బుగా వుంది బజార్లో మనుషుల హడావిడి మామూలుగానే వుంది ఏం చేయాలో ఎటు వెళ్ళాలో యింకా నిర్ణయం కాలేదు ఆనందరావుకి యాంత్రికంగా నడుస్తున్నాడు

తన చుట్టుపక్కల నడుస్తూన్న మనుషులమీద లేదు ఆనందరావు దృష్టి. తనని ప్రతిక్షణం కమ్ముకోవాలని చూస్తున్న ఆత్రుతమీద వుంది సుశీల ఆరాత్రి తల్లితండ్రులతో మాట్లాడబోయే విషయం మీదుంది

''బాబుగారు నమస్తే ''

ఆలోచనల్లో కూరుకుపోయిన ఆనందరావు ముందు తనని కాదనుకున్నాడు కాని ఆ వ్యక్తి ఎదురుగా నిలబడి నవ్వుతుంటే తప్పనిసరై తనూ ''నమస్తే''అన్నాడు. అతనెవరో గుర్తు తెలియటం లేదు

''వేణూ బాబుగారికి నమస్తే చెప్పమ్మా ''అన్నాడు

రెండు చేతులూ జోడించి దణ్ణం పెట్టాడు, ఏడెనిమిదేళ్లుంటాయేమో ముద్దుగా వుంది ముఖం

''బాబుకి వేణుగోపాలరావని పేరుపెట్టామండీ '' అన్నాడతను తిరిగి

ఆనందరావు కంతా అయోమయంగా వుంది అతనెవరో గుర్తు తెలియటం లేదు ఏదో మామూలు పరిచయం అనుకుందామంటే అతనిధోరణి అలా లేదు ఇంక వూరుకోలేక నెమ్మదిగా ''క్షమించండి మీరెవరో గుర్తు రావటం లేదు '' అన్నాడు అలా అనటానికి పడిన యిబ్బంది స్పష్టంగా తెలుస్తోంది ఆనందరావుకి

అతను ముందు ఆశ్చర్యపోయాడు. మరో క్షణానికి ఆగిపోయిన నవ్వుని మళ్లీ ముఖంమీదకి తెచ్చుకున్నాడు.

''నేనెవరో గుర్తు రాకపోవటం సహజమే లెండి అసలు మనిద్దరి పరిచయమే తక్కువ అదేనా చీకట్లో '' అన్నాడు.

అప్పటికీ ఆనందరావుకి అంతు పట్టలే

''ఇంచుమించు ఏడెనిమిదేళ్ళ క్రితం సినిమానుంచి వస్తుండగా రైలుగేటు దగ్గర '' అన్నాడతను

చీకట్లో దారి తెలియక తంటాలు పడేవాడికి కాంతి కనపడినట్లు అంతవరకూ

అయోమయంగా వున్న ఆనందరావుకి అన్ని విషయాలు ఒక్కసారిగా గుర్తొచ్చాయి

* * *

ఆ రోజూ అంతే ఒంటరితనాన్ని, అర్థం కాని తపనని తట్టుకోలేక సినిమాకి బయల్దేరాడు ఆనందరావు సినిమా ఎలా వున్నా అది పెద్దగా తనని ఓదార్చలేదని తెలిసే వెళ్ళాడు

అసలే చిరాకు, దానికితోడు హాలులో వుక్కపోత సినిమా చూస్తున్నంతసేపూ ఎప్పుడు పూర్తవుతుందా అన్నట్టు కూచున్నాడు సినిమా వదలగానే అదే హడావిడిలో రూమ్‌వేపు బైలుదేరాడు

రైల్వే క్రాసింగు దాటి వెడితే రూమ్ దగ్గర బాగా చీకటిగా వుంటుందని ఎక్కువ మంది అటురారు రూమ్‌కివెళ్ళి చేసేపనేం లేకపోయినా తొందరగా వెళ్ళాలనిపించటంతో అటువేపు బైలుదేరాడు ఆనందరావు

కొంతదూరం వెళ్ళాకకాని తన వెనక ఎవరో వస్తున్నారన్న విషయం గ్రహించలేదు

''మాస్టారూ కొంచం మాచెస్‌వుంటే యిస్తారా'' అంటూ అతనే ఆపాడు ఆ తర్వాత యిద్దరూ సినిమా గురించి కబుర్లు చెప్పుకుంటూ కలిసే నడిచారు చీకటిలో అతనిముఖం పూర్తిగా కనపడలేదు కాని, చేతిలోని టార్చిని చంకలో పెట్టుకుని అతను సిగరెట్టు వెలిగించుకునేటప్పుడు మాత్రం ముఖం కొద్దిగా కనపడింది ''నడివయసు మనిషి'' అనుకున్నాడు ఆనందరావు

ఇద్దరూ పట్టాలు దాటారు అతను వెళ్ళాల్సిన దారివేరు విడి పోదామనుకునేంతలో ఒకేసారి యిద్దరికీ వినపడిందా ఏడుపు పులిగాండ్రింపు వినిపించినా అంతగా తొట్రుపడేవారు కాదేమో గుక్క తిప్పుకోకుండా ఏడుస్తున్న చంటి బిడ్డ ఏడుపు.

పది నిముషాలు పట్టింది యిద్దరికీ ఆ తుప్పలన్నీ వెతకటానికి చివరికి టార్చిలైటు వెలుగులో కటికనేలమీద కళ్ళేనా తెరవని పసిబిడ్డ ఈ లోకంలోకి అడుగిడుతూనే, ఆ చిక్కటి చీకట్లో తొలి ఏడుపు నేర్చుకుంటూ కనపడింది ఆ పసివాళ్ళేనా పూర్తిగా శుభ్రంచేసి లేదు

అదెవరో పొరపాటున మరిచిపోయిన బాపతు కాదు తప్పని సరై, తమ చీకటి తప్పుకి లోకం ముందు తలెత్తి నిలబడలేక చేసిన పనే

''ఏ అనాథశరణాలయంకైనా చేరుద్దాం'' అన్నాడు చివరికి ఆనందరావు

హడావున్నతను గబగబా చొక్కా లోపలి బనీను విప్పి ఆ పసిపాపని అందులోకి ఎత్తుకున్నాడు

''మీ కభ్యంతరం లేకపోతే ఈ పసిగుడ్డుని నేను తీసికెడతాను'' అన్నాడు

ఆనందరావు కేమనటానికి తోచలేదు అతని చేతుల్లో, ఆ బనీను గుడ్డ వెచ్చదనంలో నెమ్మదిగా కదుల్తోంది ఆ పసివాళ్ళు

"నాకు పిల్లలెలాగాలేరు ఒక రకంగా నా కిది ఎంతో సంతోషం'' అన్నాడు తిరిగి అతను



భారత క్రికెట్ టీమ్‌ను ఎన్నిక చేసే అధికారులు పాపం! సునీల్ గవాస్కర్‌కు సరైన జోడీగా 'ఓపెనింగ్ పార్ట్నర్' కోసం వెతుకుతూనే ఉన్నారు కాని ఇండియా ఓపెనర్ తన జీవిత భాగస్వామిని ఇక వెతుక్కోనవసరం లేదు గవాస్కర్, 'పమ్మీ' అని దగ్గర వారిచే పిలవబడే మార్ష్నియల్ మెహ్రోత్రా అనే పేరు గల అందాల పోస్ట్ గ్రాడ్యుయేట్ యువతిని భార్యగా చేపట్టేందుకు ఆగష్ట్ '9' న 'ఎంగేజ్' అయాడు

---

మరో నాలుగడుగులు వేసేలోపల ఆనందరావు తన అనుమానం బయట పెట్టాడు "మీకు ఒకవేళ తర్వాత సంతానం కలిగితే'' అని

అది విని అతను నెమ్మదిగా నవ్వాడు "మీకు ఆ అనుమానం అక్కర్లేదు అన్నీ ఆలోచించి నిర్ణయించుకునే యీ ప్రయత్నం చేస్తున్నాను రేపొకవేళ నాకు సంతానం కలిగినా వీడే నా పెద్దకొడుకు సరేనా'' అన్నాడు

ఇద్దరూ కలిసి అతనిల్లు చేరేలోపల మరోసారి చెప్పాడు ఆనందరావు "కొన్నాళ్ల తల్లితండ్రుల ఆప్యాయత చవి చూసి, ఆ తర్వాత అనాధనని తెలుసుకునే బాధ భరించటం ఎవరికేనా కష్టం అటువంటిది జరక్కుండా చూడగలనన్న గట్టి నమ్మకంవుంటేనే యీ పని చెయ్యండి లేదా ఏదేనా అనాధశరణాలయంలో యిప్పుడే చేర్చటం మంచిది'' అని.

అతను చాలా ధీమాగా ఆ విషయంలో మాట యివ్వటంతో ఎంతగానో సంతోష పడ్డాడు ఆనందరావు

* * *

ఆ నాటి వ్యక్తే యితనని, ఆ చీకట్లోని పసిబిడ్డ ముద్దుగా వేళులు జోడించిన వేణు అని తెలిసేటప్పటికి అంతవరకూ వున్న డల్‌నెస్ వొదలిపోయి సంతోషం పొంగుకొచ్చింది ఆనందరావుకి అమాంతం వేణూ నెత్తుకుని హోటలు వేపు నడిచాడు కాఫీలయ్యేలోపల

"ఆ తర్వాత యీ వూరు వదిలి వెళ్ళిపోవటం వల్ల కలవటం కుదరలేదని, ఎప్పటికప్పుడు కుర్రాణ్ణి తీసుకొచ్చి చూపించాలని తను అనుకున్నా అవకాశం దొరకలేదని '' యిలా మరికొన్ని వివరాలు చెప్పాడు అతను ఆనందరావుతో

మధ్య మధ్యలో వీళ్ల మాటలు వింటూ నాలుగు

చూస్తున్న కుర్రాడి మీదే వుంది ఆనందరావు దృష్టంతా హోటలులోంచి బైటికొచ్చాక వేణూకి స్వీట్స్, ఓ జత బట్టలూ కొన్నాడు ఆ నాడు కటిక నేలమీది ఆ పసి బిడ్డ యింత వాడయ్యాడని తలుచుకుంటే పట్టలేని ఆనందం కలుగుతోంది అందుకనే అతను వద్దంటున్నా వినకుండా వేణూకి అవన్నీ కొన్నాడు. ఆనందరావు

ఇంక వేణూని తీసుకుని అతను వెళ్ళిపోబోతుండగా,

''తాతా తాతా'' అంటూ పిలిచాడు వేణూ అతన్ని పిలిచి ''ఈయన మా నాన్నా'' అనడిగాడు

ఒక్కసారిగా తల తిరిగినట్టయింది ఆనందరావుకి, అంతవరకూ వున్న ఆనందం జావ కారిపోయింది అనుమానంగా చూశాడు అతని వేపు అతని ముఖం కూడా చిన్నబోయింది

''మీరు అనుకుంటున్న దేమిటో నాకు తెలుసు ఇందులో నా తప్పేం లేదు అప్పటికీ యిప్పటికీ వేణూ ఒక్కడే సంతానం నాకు మాటలు వస్తున్న కొత్తలో మాత్రం కొన్నాళ్ళు నన్ను 'నాన్నా' అని పిలిచాడు కొంచం జ్ఞానం వచ్చిన దగ్గర్నుంచీ ఆ పిలుపు మానేశాడు అప్పణ్ణించీ 'తాతా' అని యిదే పిలుపు ఒకటిరెండుసార్లు చెప్పాను, వినలేదు బలవంతం చెయ్యలేక ఆ పిలుపుకే అలవాటు పడిపోయాను'' అన్నాడు నెమ్మదిగా అతను

ఆనందరావుకేం మాట్లాడటానికి తోచలేదు.

''మీరు నమ్మలేరు నాకు తెలుసు కాని ప్రమాణం చేసి చెబుతున్నాను నాలోటేం లేదు వాడికి జ్ఞానం వస్తున్న కొత్తలో చుట్టుపక్కల వాళ్ళెవరో చెప్పుంటారు అదే బలంగా నాటుకు పోయింది వాడిలో. అప్పణ్ణించీ యిదే ధోరణి కొంచం అప్యాయంగా ఎవరేనా మీలాగ యిలా దగ్గరికి తీస్తే చాలు ఇదే ప్రశ్న అడుగుతాడు ''ఈయనే మా నాన్నా?'' అని ఏం జవాబు చెప్పమంటారో చెప్పండి ఏవేవో కబుర్లు చెప్పి మభ్య పెడుతూంటాను'' అంటూ చాలా సేపు బాధ పడ్డాడు అతను

మరి కాస్సేపటికి వెళ్ళొస్తానని ఆనందరావుతో చెప్పి వేణూని తీసుకు వెళ్ళిపోయాడతను


చదవండి! చదివించండి!!

బాల బాలికల ప్రత్యేక పక్ష పత్రిక

# పొదరిల్లు

(పిల్లల పక్ష పత్రిక)

వెల 70 పైసలు

బుల్లి బుల్లి కథలతో, రంగు రంగుల బొమ్మలతో, ముద్దులొలికే ముఖచిత్రంతో, గమ్మత్తయిన పజిల్స్‌తో, అత్యంత ఆకర్షణీయంగా వెలువడుతోంది వెంటనే చదవండి

వివరాలకు

మేనేజర్, పొదరిల్లు

మద్రాస్-12

ఇందాకటి కన్నా బాధగా వుంది ఆనంద రావుకి గుండెలో తట్టుకోలేనంత యిరుకు భరించలేని ఆలోచన దేనిమీదో తెలియని చిరాకు కోపం మనుషుల మీద సృష్టి మీద

ఈయనేనా మా నాన్న వేణూ గొంతు గుర్తొచ్చింది ఆ చిన్ని కళ్ళల్లో కదులుతున్న భయంకరమైన అన్వేషణ కళ్ళ ముందు కదలింది తన తల్లి తండ్రు లెవరో తెలుసుకోవాలన్న అన్వేషణది

ఎంత దారుణం అనుకున్నాడు

గన్నేరు చెట్టు మొదట్లో గాలికి కదులు తున్న పుస్తకం గుర్తొచ్చింది అందులోని ప్రతి పేజీలో వో అనాధ జీవితం వుంది తల్లితండ్రు లెవరో తెలుసుకోవాలని జీవి తంలో అనుక్షణం తపిస్తూ వాళ్లు పడు తున్న రకరకాల బాధలున్నాయి ఇలాంటి అనర్ధాలు కొంతవరకేనా అరికట్టటానికి మార్గాలుగా ఎల్సి కాంట్రాసెప్టివ్స్ లీగ లైజ్‌డ్ ఎబార్షన్ యిలాంటి వాటి గురించి చాలా వివరాలున్నాయి కాని వాటన్నింటి గురించి ఆలోచించె దెవరు యివ్వనం వొంటి పేశీ వీటిని ఆలోచించ నివ్వదు

వేణు గొంతు గాలిలో కలిసి చుట్టూ మోగుతున్నట్టనిపించింది ఆనందరావుకి తను ప్రయాణాలు చేసేటప్పుడు చూసే అడుక్కునే అనాథలు ఆకలి చూపులతో ఎంగిలి ఆకుల కోసం చూసే పసివాళ్లు కళ్ల ముందు కదిలారు వాళ్ళ స్థితి కన్నా వేణూ పరిస్థితి కొంతవరకేనా నయమేలే అని మనసు సరిపెట్టుకోబోయాడు ఆనంద రావు

మనసు మాట వినలేదు తల్లి తండ్రు లెవరో తెలుసుకోవాలని పడే తాపత్రాయం అందులోని తపన బాధ ముప్పై ఏళ్ళుగా ఆనందరావు అనుభవిస్తున్నదే అనాధగా ఆప్యాయతకోసం సంఘంలో స్థానం కోసం వెతుక్కుంటున్న తనకి వేణూ మరోతోడు అన్న భావన కలిగే టప్పటికి తట్టుకోలనిబాధ కలిగింది ఆనంద


**WHEN NATURE FAILS**

New
H Super
eight

మరింత పొడుగు ఎదగగలరు

(2 నుండి 8 అం వరకు పూచీ)


For Super Heightness

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి ఎవ రైనా పుచ్చుకోవచ్చు Hytex has a great name and meant for popular people 1 సీసా (20 Tabs) Rs 3-75 పోస్టేజి అదనం Full course 3Phials(60Tabs) Rs 11-25 Postage free

SCIENCE HAS SOLVED THE PROBLEM

STOP GREY HAIR BAL KALA TEL మా — కాలా తేల్ తెల్ల జుట్టును శాశ్వతంగా వెళ్ళ నించి నల్లబడేలా చేస్తుంది 1 బుడ్డి రూ 3 3 బుడ్లు రూ 7 50 పోస్టేజి ఉచితం

M/s VICTORIA COMMERCIAL COY
(J M M /10) Beat No 1
Ambala Cantt-133001(N I)



రావుకి అర్థపర్థం లేకుండా చాలాసేపు తిరిగాడు

రూము చేరేటప్పటికి పదిదాటింది అలసటగా అరుగుమీదే కూలబడ్డాడు ఎవరిదేనా వోదార్పు కావాలనిపించింది మనసులోని యిరుక్కి చల్లటి గాలి కావాలనిపించింది గుమ్మం దగ్గరి గన్నేరు చెట్టు సుశీలా గుర్తొచ్చారు

ఇప్పటివరకూ తన జీవితానికి తోడుగా నిలిచినవి పుస్తకాలే యిప్పుడిప్పుడే దొరుకుతున్న తోడు సుశీల నిన్నటి వరకూ చెప్పలేకపోయాడు సుశీలకి తన సంగతంతా నిన్నే చెప్పాడు తల్లి తండ్రులెవరో తెలియని అనాధతనని

సుశీల మనసు తనకి బాగా తెలుసు ఇంటి వాళ్లందరూ కాదన్నా తనతో బతుకు పంచుకోటానికి సుశీల వెనకాడదని తెలుసు కాని అది తనకంత యిష్టంలేదు అక్కడి అనుబంధాలన్నింటినీ వొదులుకుని సుశీల రావటం కాదు తనకి కావలసింది సుశీల తోడుగా తను సంఘంలో కొత్త స్థానం సంపాదించుకోటం తనకి కావలసింది

అందుకనే సుశీలని తల్లి తండ్రులతో అన్ని విషయాలు వివరంగా మాట్లాడమన్నది ఈరాత్రే సుశీల ఆ విషయాలు మాట్లాడుతుంది తెల్లారితేనేకాని తనకే విషయం తెలియదు సుశీల యింటి వాళ్లందరూ వొప్పుకుంటే తనకి తోడు దొరుకుతుంది ముప్ఫై ఏళ్లగా వెతికి వెతికి వేసారిపోయిన తన బాధకి ఓదార్పు దొరుకుతుంది సంఘం తనని ఎలిచే సరికొత్త ఎలుపు ఓ అనాధని వోదార్చే వోదార్పు వినిపిస్తుంది

కొత్త సూర్యోదయంకోసం వెలుక్కోసం ఆ చీకటిలో అరుగుమీద ఎదురు చూస్తూ కూచున్నాడు ఆనందరావు ❀